పత్రికాప్రకటన                                                                                    కాకినాడ, 29.5.2019

జిల్లాలో వివిధ రంగాల సత్వరాభివృద్ధి లక్ష్యంగా 2019-20 ఆర్థిక సంవత్సరానికి 23,561.83 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక చేపట్టామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

బుధవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వ శాఖలు, సంక్షేమ కార్పొరేషన్ల అధికారులతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తొలుత జిల్లాలో వివిధ రంగాలలో అభివృద్ధికి గల అవకాశాలు, సామర్థ్యాలను పరిగణలోకి గైకొంటూ 2019-20 ఆర్థిక సంవత్సరానికి నాబార్డు, లీడ్ బ్యాంక్‌లు రూపొందించి, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ఆమోదించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 19,348 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక చేపట్టగా, ఈ సంవత్సరం 22 శాతం వృద్ధితో 23,562 కోట్లతో రుణ ప్రణాళిక లక్ష్యం చేపట్టడం. ఇందులో ప్రాధాన్యతా రంగాలకు 17733 కోట్లు, ప్రాధాన్యతేతర రంగాలకు 5829 కోట్లు రుణాలు నిర్ధేశించడం జరిగిందన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో సింహభాగం 12,820 కోట్లు రుణాలు వ్యవసాయ, అనుబంధ రంగాలకు అందించనున్నామని, గత యేడాది కంటే అదనంగా 2156 కోట్లు రుణాలు ఈ రంగాలకు వార్షిక ప్రణాళికలో పొందుపరచామన్నారు. వ్యవసాయ పంట రుణాలుగా 7760 కోట్లు, టర్మ్‌లోన్‌లుగా 3245 కోట్లు, వ్యవసాయ యంత్రాలు, గిడ్డంగి సదుపాయాల రుణాలుగా 150 కోట్లు అందించ నుండగా, వ్యవసాయ అనుబంధమైన డైరీ, పౌల్ట్రీ, మత్స్య తదితర రంగాలకు 1665 కోట్ల రుణాలు లక్ష్యాంగా చేపట్టామన్నారు. ప్రాధాన్యతా రంగంలో సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమలకు 3482 కోట్లు, ఎగుమతుల రంగానికి 9 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు 1423 కోట్లు రుణాలు కల్పించ నున్నామని తెలిపారు. అలాగే ప్రాధాన్యతేర రంగాలకు 5829 కోట్ల మేరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు.

గత సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను అందుకోవడంలో బ్యాంకులు, జిల్లా అధికారులు అంకిత భావంతో చేసిన కృషిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, 2019-20 రుణా ప్రణాళికను కూడా ఇదే స్ఫూర్తితో అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా గత సంవత్సరం కౌలు రైతులకు 90 కోట్ల మేరకు రుణాలను అందించి జిల్లా బ్యాంకులు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. అలాగే వ్యాపార దృక్పధం కంటే సమాజిక హితానికి ప్రాధాన్యత నిస్తూ ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, కాపు వర్గాల పేదల ఆర్థిక అభ్యున్నతి రుణాల జారీలో జిల్లా బ్యాంకులు 130 నుండి 150 శాతం వృద్ధి నమోదు చేయడం అభినందనీయమన్నారు. గత సంవత్సరం స్వయం సహాయ బృందాలకు 1386 కోట్లు రుణాల కల్పించే లక్ష్యాన్ని మించి 1718 కోట్లు మేరకు రుణాలు అందించారని బ్యాంకర్లను ప్రశంసించారు. అలాగే ముద్రా, స్టాండప్ ఇండియా, పియంఈజిపి, తదితర పథకాల అమలులో జిల్లాను దేశంలో ముందు నిలిపి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రతి క్రొత్త పథకం అమలుకు తూర్పు గోదావరి జిల్లానే తొలి ఎంపికగా నిలిపారన్నారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇప్పటికీ బ్యాంకింగ్ సేవలు ఇప్పటికీ దూరంగా ఉన్నాయని, ఈ మండలాల్లో తమ శాఖలను విస్తరించేందుకు బ్యాంకులు చొరవ చూపాలని కోరారు. సమారు 500 కోట్ల నిధులతో ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు, సమాచార వ్యవస్థలను అభివృద్ధి చేశామని, శాఖలు తెరిచేందుకు ముందుకు వచ్చే బ్యాంకులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిభారాణి, ఆంధ్రాబ్యాంకు డిజియం కె.వి.రామ్మోహనరావు, ఎల్‌డియం బి.వి.సుబ్రమణ్యం, డిఆర్‌డిఏ పిడి ఎన్.మదుసూధనరావు, హౌసింగ్ పిడి పి.వి.ప్రసాద్, వివిధ బ్యాంకుల సమన్వయాధికారులు, సంక్షేమ కార్పొరేషన్ల ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్లు, వ్యవసాయ, అనుబంధరంగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)